# పూడిక తీయక.. నీరు నిలవక

- అడుగంటిన భూగర్భజలాలు
- శివ చెరువు, పెద్దాపూర్ పెద్ద చెరువులో నిండిన పూడిక
- ఒక్క పంటకూ సరిపోని సాగునీరు
- శిథిలావస్థలో మత్తళ్లు.. పట్టించుకోని అధికారులు



అడుగంటిన వడ్కాపూర్ శివ చెరువు

**జూలపల్లి:** గ్రామాల్లో సాగుకు, తాగుకు నీరందించిన చెరువులు పూడిక నిండి నీరు నిల్వక భూగర్భ జలాలు అడుగంటాయి. గతంలో చెరువులతోనే రెండు పంటలు సాగు చేసిన రైతులు ప్రస్తుత పరిస్థితిలో ఒక్క పంటకు నీరందడం గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మూడు పెద్ద చెరువులు ఉండగా, దాదాపు 30వరకు కుంటలు ఉన్నాయి. కొన్ని కనుమరుగు కాగా, మరికొన్ని పూడిక నిండి నీరు నిల్వ ఉండే అవకాశం లేకుండా పోతోంది.

**పెద్దాపూర్ చెరువు ఆధారం..**

మండలంతో పాటు ఎలిగేడు, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ వరకు పెద్దాపూర్ చెరువు కింద ప్రారంభమయ్యే హుస్సేన్‌మియా వాగు ప్రధాన నీటి వనరుగా ఉంది. వాగు పారితే భూగర్భజలాలు పెరిగి, ఐదు మండలాల్లో సాగు నీరు, తాగునీటికి ఇబ్బందులు ఉండవు. ప్రస్తుతం చెరువులో పూడిక నిండి నీరు నిలవని పరిస్థితి నెలకొంది. పెద్దచెరువులో పూడిక తొలగిస్తే ఐదు మండలాల్లో భూగర్భజలాలు పెరిగి సాగు, తాగు నీటి ఇబ్బందులు రావని రైతులు పేర్కొంటున్నారు.

**మత్స్యకారులకు ఉపాధి..**

మండలంలో ప్రధానంగా ఉన్న మూడు చెరువులు వడ్కాపూర్ శివ చెరువు, పెద్దాపూర్ పెద్ద చెరువు, తేలుకుంట రామప్పపై దాదాపు 400 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నారు. వీరు ఏటా చేపలు పట్టి ఉపాధి పొందుతున్నారు. చెరువుల్లో నీరు నిల్వ సామర్థ్యం తగ్గడంతో చేపలు పెంచేందుకు ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు.

**చెరువుల కింద సాగు..**

వడ్కాపూర్, పెద్దాపూర్ పెద్ద చెరువు, తేలుకుంట రామప్ప కింద దాదాపు 2వేల ఎకరాలు, చిన్ననీటి పారుదల కుంట కింద మరో వెయ్యి ఎకరాలు సాగు చేస్తుండగా, హుస్సేన్‌మియా వాగుపై ఆధారపడి మోటార్లతో మరో మెయ్యి ఎకరాల వరకు సాగువుతున్నట్లు అంచనా. పెద్దాపూర్ పెద్ద చెరువులో సమృద్ధిగా నీరుంటే ఐదు మండలాల్లో వాగు పారకంతో, మరో వెయ్యి ఎకరాలు సాగువుతుందని రైతులు అంటున్నారు.

## పూడిక తీయాలి



మండలంలో ఉన్న పెద్ద చెరువుల్లో పూడిక తీస్తే, నీరు నిల్వ పెరిగి సాగు, తాగునీటి ఇబ్బందులు తీరుతాయి. గ్రామాల్లో ఉన్న చిన్న నీటి కుంటల్లో నీటి నిల్వ పెంచేందుకు మత్తళ్ల మరమ్మతు పనులు చేపట్టాలి.

– నాడెం మల్లారెడ్డి, రైతు, జూలపల్లి

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం



సబ్‌స్టేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**గోదావరిఖనిటౌన్:** ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. నగరంలోని శారదానగర్, రామ్‌మందిర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి సుమారు రూ.2.40కోట్లతో నిర్మించిన 33/11కేవీ సబ్‌స్టేషన్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో 5 మెగావాట్ల విద్యుత్ సరఫరా జరిగేదని, ప్రస్తుతం నూతన సబ్‌స్టేషన్‌లతో 8 మెగావాట్ల విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పైపులైన్ కందకం పూడ్చివేత



సాక్షి ఎఫెక్ట్..

**రామగుండం:** స్థానిక రైల్వేస్టేషన్ నుంచి అక్బర్‌నగర్ ప్రవేశద్వారానికి అడ్డుగా మిషన్ భగీరథ పైపులైన్ వేసేందుకు కందకం తవ్వి పైపులైన్ వేసిన భగీరథ అధికారులు 10రోజులుగా కందకం పూడ్చలేదు. దీనిపై గురువారం సాక్షి దినపత్రికలో 'పైపులైన్ వేశారు.. పూడ్చడం మరిచారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. తక్షణమే పైపులైన్ కందకాన్ని పూడ్చివేశారు. కాలనీవాసులు సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి



సమావేశమైన ఎమ్మెల్యే విజయరమణారావు

**ఎలిగేడు:** నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులను ఆదేశించారు. మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యే తన నివాసంలో పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో గురువారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల నిర్వహణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీరాజ్‌శాఖ ఈఈ గిరీశ్‌బాబు, డీఈ దేవేందర్, రవీందర్, ఏఈలు పాల్గొన్నారు.

## కాకా కుటుంబంతోనే కార్మిక క్షేత్రం అభివృద్ధి

**జ్యోతినగర్:** కాకా వెంకటస్వామి కుటుంబంతోనే కార్మిక క్షేత్రం అభివృద్ధి చెందిందని ఎన్టీపీసీ ఎన్సీసీ సభ్యుడు, ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ (ఐఎన్టీయూసీ అనుబంధం) కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు పర్యాయాలు కాకా వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేశాడని, ఆయన హయాంలోనే రామగుండంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సమావేశంలో ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్, చందర్, గోపాల్‌రావు, కనకయ్య, రాజేశం, విజయమోహన్, రమేశ్, ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

**ఎంపీడీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**కాల్వశ్రీరాంపూర్:** కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణచందర్‌రావుపై బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్ గురువారం పెద్దపల్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాల్వశ్రీరాంపూర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ జగదీశ్ పుట్టినరోజు వేడుకలు ఎంపీడీవో స్వయంగా బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించడంపై స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను గెలిపించాలని పిలుపునివ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జున్‌రావు, బండ రవీందర్, గోనె శ్యాం, బైరం రమేశ్, తీగల స్వప్న నాగరాజు, సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు సువర్ణ చందు, బుర్ర సదానందం, పార్టీ నాయకులు దేవయ్య, రాజ్‌కుమార్, మల్లయ్య ఉన్నారు.

## ట్రినిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ముగింపు

**పెద్దపల్లిరూరల్:** ట్రినిటీ విద్యార్థులకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 రోజుల పాటు నిర్వహించిన ఉచిత సాఫ్ట్ స్కిల్స్ ట్రెనింగ్ ప్రోగ్రాం శిక్షణ ముగింపు కార్యక్రమంలో గురువారం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. పెద్దపల్లిలోని ఇంజనీరింగ్ కళాశాల, అటానమస్ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఎంబీఏ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై ఉచితంగా ట్రెనింగ్ ఇవ్వడం అభినందనీయమని అకడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేశ్ అన్నారు. ట్రెనర్ తిరుపతి, మొబిలైజర్‌గా శివ, పార్వతి, కళాశాల ఏవో సురేశ్, రాజిరెడ్డి డాక్టర్లు ఆరిఫ్, రామ్మోహన్, అంబిక పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

**పెద్దపల్లిరూరల్:** బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, శ్రావణ్, వినోద, సూరజ్, సురేశ్, అనిల్, రవీందర్, రమేశ్ పాల్గొన్నారు.

**• మంచినీటి సమస్య పరిష్కరించాలి**

**ఓదెల:** ఓదెలలోని మడక రోడ్డువైపు మంచినీటి సమస్య నెలకొందని వెంటనే సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కార్యదర్శిని కోరారు. ఓదెల మడకరోడ్డు కాలనీవాసులు మంచినీటి ట్యాంకు కింద వేస్టవాటర్ వెళ్లడానికి మురికికాలువ నిర్మాణం గురువారం పొడిగించాలని కాలనీవాసులు కార్యదర్శిని విన్నవించారు. స్పందించిన కార్యదర్శి చంద్రారెడ్డి సమస్య పరిష్కరిస్తామని, డ్రైనేజీ నిర్మాణం తమ చేతుల్లో లేదని పేర్కొన్నారు.

**• సమ్మె జయప్రదం చేయండి**

**సుల్తానాబాద్:** దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ సోషల్ మీడియా జిల్లా బాధ్యులు బిక్షపతి, శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీఐటీయూ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్, జ్యోతి, అంజయ్య, నాయకులు సాగర్, వెంకటస్వామి, ఖాజా పాల్గొన్నారు.

**• బీజేపీతోనే సుపరిపాలన**

**పెద్దపల్లిరూరల్:** బీజేపీ 11ఏళ్ల సుపరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ప్రధాని మోదీదే అని బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని చీకురాయిలో గురువారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప సభలో మండల అధ్యక్షుడు వేల్పుల రమేశ్ పాల్గొని మాట్లాడారు. నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోలసాని సంపత్‌రావు, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, తిరుపతి, సతీశ్, కిరణ్, రమేశ్, రాజు, శ్రీనివాస్, సంపత్ పాల్గొన్నారు.

**కనుకులలో..**

**సుల్తానాబాద్‌రూరల్:** మండలంలోని కనుకులలో శక్తి కేంద్రం పరిధిలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పార్టీ నాయకులు కుమార్‌రెడ్డి, శశివర్ధన్, రాజేందర్‌రెడ్డి, సంతోష్, సమ్మిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

**ఎలిగేడులో రచ్చబండ కార్యక్రమం**

**ఎలిగేడు:** మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పెద్దాపూర్ మాజీ సర్పంచ్, ఎలిగేడు ఇన్‌చార్జి కంకణాల జ్యోతిబసు, బీజేపీ సీనియర్ నాయకులు గర్రెపల్లి నారాయణస్వామి, మండల కన్వీనర్ వేణుగోపాల్‌రెడ్డి, కోకన్వీనర్ మల్లారపు అంజయ్య, నాయకులు పర్శరాములుగౌడ్, రాయపాక మనోహర్, అమరగొండ గంగయ్య, కీర్తి లింగమూర్తి, చౌదరి తిరుపతియాదవ్, సతీశ్‌రెడ్డి, కోడూరి శ్రీనివాస్, బోగె కిరణ్, ఎల్క శంకరయ్య, చిత్తవేణి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**• పరామర్శ**

**పాలకుర్తి:** బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి పద్మ కుటుంబాన్ని గురువారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఇటీవల సుల్తానాబాద్ సమీపంలోని సుగ్లాంపల్లి వద్ద లారీ ఢీకొన్న ఘటనలో పద్మ కుమారుడు గుంటిపల్లి రాము, కోడలు అనూష మృతిచెందారు. బసంత్‌నగర్‌లోని రాము ఇంటికి వెళ్లిన చందర్ అతని తల్లితో పాటు సోదరి రమ్యను పరామర్శించారు. బీఆర్‌ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు ఇంజపూరి నవీన్, బసంత్‌నగర్ మాజీ ఉపసర్పంచ్ ముత్యం సంతోష్‌గౌడ్, బండి శ్రీనివాస్ ఉన్నారు.

**• రైతుభరోసా పెట్టుబడి సాయం జమ**

**జ్యోతినగర్:** రామగుండం మండల పరిధిలోని 1747 మంది రైతులకు గురువారం రూ.కోటి 22 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమఅయినట్లు మండల వ్యవసాయాధికారి కె.ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తర్వాత విడతలో 68 మంది రైతులకు రూ.26లక్షలు జమవుతుందని పేర్కొన్నారు.

**టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం**

**సుల్తానాబాద్:** టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సాదుల సుగుణాకర్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు సన్మానించారు. ఇటీవల పెద్దపల్లిలో జరిగిన ఐజేయూ అనుబంధ సంఘం టీయూడబ్ల్యూజే ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా సాదుల సుగుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్‌లో ఎమ్మెల్యే ఆయనను సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ ధన్నాయక్ దామోదర్‌రావు, అమిరిశెట్టి తిరుపతి, రాజలింగం, వెంకన్న పటేల్, కుమార్ కిశోర్, పన్నాల రాములు ఉన్నారు.

**• విద్యార్థినులు పరిశుభ్రత పాటించాలి**

**కాల్వశ్రీరాంపూర్:** పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిరిచందన సూచించారు. కాల్వశ్రీరాంపూర్ కేజీబీవీ కళాశాలలో గురువారం విద్యార్థినులకు పరిశుభ్రత, యోగాపై అవగాహన కల్పించారు.

## వైభవంగా పోచమ్మ బోనాలు

**ఎలిగేడు:** ఎలిగేడు మండల అనుబంధ గ్రామమైన లలితపల్లి యాదవసంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం మహిళలు ఇంటికో బోనం చొప్పున పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

## ఆటో యూనియన్ ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఆటో యూనియన్

**కాల్వశ్రీరాంపూర్:** మండలానికి చెందిన ఆటోడ్రైవర్ తూండ్ల రాజు గుండె సంబంధిత సమస్యతో కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాల్వశ్రీరాంపూర్ ఆటో యూనియన్ నాయకులు గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అతడికి రూ.63,000 నగదు అందించి తమ ఐక్యతను చాటుకున్నారు. యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య, నాయకులు నందు, పోచాలు, చంద్రమౌళి, కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్, రమేశ్, రఫీక్ పాల్గొన్నారు.

## వాస్తవ వార్షిక లాభాలు ప్రకటించండి



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

**యైటింక్లయిన్‌కాలనీ:** సింగరేణి సంస్థలో 2024-25కి సంబంధించిన వాస్తవ వార్షిక లాభాలను యాజమాన్యం వెంటనే ప్రకటించాలని హెచ్‌ఎంఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఆర్జీ-2 ఏరియా యైటింక్లయిన్ కాలనీ హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆర్జీ-3 బ్రాంచ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిపై సింగరేణి సీఎండీకి లేఖ రాసినట్లు తెలిపారు. నాయకులు ఎండీ ఇస్మాయిల్, మధునయ్య, వీరయ్య, మల్లారెడ్డి, రామకృష్ణ, అయాజుద్దీన్ పాల్గొన్నారు.

## వర్క్‌షాప్ డీజీఎంకు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ:** సింగరేణి రామగుండం ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్‌కు బదిలీపై వచ్చిన డీజీఎం అధికారి రాంరెడ్డిని ఆర్జీ -2 ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు బుధవారం కలిశారు. ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ నాయకులతో కలిసి సన్మానించారు. సురేశ్, కేంద్ర కమిటీ నాయకులు దశరథంగౌడ్, రాజయ్య, ప్రవీణ్, సైదులు, రాయమల్లు, రవీందర్, అనిల్‌గౌడ్, శ్యామ్, నరసింహారెడ్డి, సతీశ్, సుధాకర్, రాజేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ బ్యాంక్ అధికారుల స్వచ్ఛంద రక్తదానం



రక్తదానం చేస్తున్న అధికారులను అభినందిస్తున్న ప్రాంతీయ మేనేజర్ రవీంద్రకుమార్

**కోల్‌సిటీ:** 'మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం' అని గోదావరిఖనిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ), ప్రాంతీయ కార్యాలయం (ఆర్‌బీఓ) మేనేజర్ రవీంద్ర కుమార్ అన్నారు. ఎస్‌బీఐ 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నగరంలోని పలు ఎస్‌బీఐ బ్రాంచ్‌లకు చెందిన 50మంది బ్యాంక్ అధికారులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారందరినీ ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ రవీంద్రకుమార్ అభినందించారు. నగరంలోని ఎస్‌బీఐ బ్రాంచ్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి



గోదావరిఖని: పూలు అందిస్తున్న విద్యార్థులు

**గోదావరిఖని:** ప్రతీఒక్కరు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో గురువారం రెయిన్‌బో పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెల్మెట్ ధరించకుండా వెళ్తున్న వాహనదారులకు విద్యార్థులతో పూలు అందజేసి హెల్మెట్ ధరించాలని కోరారు. రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, పోలీస్ సిబ్బంది, రెయిన్‌బో పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

**హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి**

**కమాన్‌పూర్:** బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులతో వాహనదారులకు పూలు అందించారు. ఎస్సై-2 రవళి, ఏఎస్సై రహీం, ఎంఈవో ఇల్లందుల విజయ్‌కుమార్, కానిస్టేబుళ్లు శంకర్, ఉపాధ్యాయులు గసిగంటి రమేశ్, పదాల సతీశ్, రేణుక, మల్లేశ్వరరావు, ఈశ్వరయ్య, ఖాలీదా తస్నీమ్ పాల్గొన్నారు.

**విద్యార్థులకు అవగాహన**

**జ్యోతినగర్:** ప్రతీఒక్కరు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు గురువారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఏఎస్సై బుచ్చిన్నాయుడు, పోలీసులు, అశోక్, పురుషోత్తం, జెడ్పీ హైస్కూల్ టీచర్లు అంజన్‌కుమార్, తిరుపతి, టీటీఎస్ జెడ్పీహైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్దియాలో వాల్ ఆర్ట్స్ ప్రారంభం



పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి

**కోల్‌సిటీ:** నగరపాలక సంస్థ పరిధిలో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ఐఈసీ కార్యకలాపాల్లో భాగంగా తడి, పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించడం, చెత్త రీసైక్లింగ్, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వాల్ ఆర్ట్స్ వేసే పనులు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రహరీకి వేసిన వాల్ ఆర్ట్స్‌ను నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పరిశీలించారు. అనంతరం అక్కడే మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలతో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, అసిస్టెంట్లు, జవాన్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: వేడుకల్లో నాయకులు



కోల్‌సిటీ: ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న శ్రీనివాస్



మంథని: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లిరూరల్/గోదావరిఖని/మంథని/కోల్‌సిటీ/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/ముత్తారం/యైటింక్లయిన్‌కాలనీ/ఓదెల/జూలపల్లి/కమాన్‌పూర్:** జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. భారీగా బాణాసంచా పేల్చి వేడుకల్లో పాల్గొన్నారు.

**ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభం**

**కమాన్‌పూర్:** మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీప్రైమరీ తరగతులను ఎంఈవో విజయ్‌కుమార్, ఎస్సైలు ప్రసాద్, రవళి ప్రారంభించారు. సమగ్ర శిక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల ఎంపికైంది. ఉపాధ్యాయులు ఖలీదా తస్నీమ్, జీనత్ కౌసర్, గసిగంటి రమేశ్, పదాల సతీశ్, రేణుక, మల్లేశ్వరరావు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

**షూ, బెల్టులు, ఐడీకార్డులు అందజేత**

**పాలకుర్తి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, టై, బెల్టు, ఐడీకార్డులు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు మండలంలోని పుట్నూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దత్తమూర్తి. పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనిఫాం, బుక్స్, వర్క్‌బుక్స్‌ను ఎంఈవో విమల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గాయత్రీదేవీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే సమయంలో షూ, బెల్టు, ఐడీకార్డులు అందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి, టీచర్లు శ్రీనివాస్, అరుణ పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### భూభారతితో సమస్యలకు పరిష్కారం



మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్

**మంథని:** గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలకు భూభారతి చట్టంతో సరైన పరిష్కారం లభిస్తుందని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో గురువారం భూభారతిపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ కుమారస్వామి రైతులకు భూభారతి గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతులు దరఖాస్తులు సమర్పించారు. ఆర్ఐ అనిల్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సతీశ్, మధుకర్, వరలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేత

**జ్యోతినగర్:** మున్సిపల్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్వే నంబర్ 226/బి మేడిపల్లి శివారులోని సింధూర కాలేజ్ సమీపంలో చింతలపల్లి కిషన్‌రావుకు చెందిన నివాసయోగ్యమైన 500 గజాలు (4గుంటలు)ఖాళీ స్థలాన్ని గతంలో కొందరు అక్రమంగా ఆక్రమించుకుని రేకుల షెడ్డు నిర్మించారు. దీనిపై కిషన్‌రావు మున్సిపల్‌ను, కోర్టును సంప్రదించారు. కోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.

### గ్రామాల్లో శానిటేషన్ పనులు ప్రారంభం

**ఫెర్టిలైజర్‌సిటీ:** పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గ్రామాన్ని రామగుండం నగరపాలక సంస్థలో విలీనం చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగు నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం చెత్త సేకరణ పనులు ప్రారంభించారు. తడి చెత్త, పొడి చెత్తను చెత్త తరలించే ట్రాలీలోనే వేయాలని గ్రామస్తులకు సూచించారు. శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, స్థానిక నాయకులు కందుల సతీశ్, బండి సాయి, నాగరాజు ఉన్నారు.

### వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



బిందెలతో నీళ్లు పోస్తున్న గ్రామస్తులు

**సుల్తానాబాద్‌రూరల్:** మండలంలోని రేగడిమద్దికుంటలో గ్రామస్తులు గురువారం వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడారు. ఈ సందర్భంగా కప్పలకు పెళ్లి చేయడంతో పాటు స్థానిక ఆలయాల్లోని దేవుళ్లకు బిందెలతో నీళ్లతో అభిషేకం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### దరఖాస్తులు ఆహ్వానం

**సుల్తానాబాద్‌రూరల్:** మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో అర్థశాస్త్రం బోధించడానికి ఎంఏ ఎకనమిక్స్, బీఈడీ చేసిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గిరిజ తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 21లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించరు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 23న డెమో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

### విద్యార్థులకు క్రీడాపోటీలు

**మంథని:** రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశాల కోసం మంథని క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడాపోటీలను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25, 26 తేదీల్లో జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. హెచ్‌ఎం సురేశ్‌కుమార్, మంథని మండల కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్, దొమ్మటి రవి, అవధానుల మాధురి, సమ్మయ్య, సీఆర్పీలు మల్లన్న, సుప్రజ, రాధిక, స్వప్న పాల్గొన్నారు.

### దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**మంథని:** మంథనిలోని స్థానిక విద్యార్థి యువత కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేశ్ అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రాజేందర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మంథని ప్రాంతంలోని కార్మికులు, కర్షకులు అన్నివర్గాల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేశ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, బాధ శ్రీనివాస్, బావు రవి, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య పాల్గొన్నారు.